# Visakhapatnam Apartments Residents Welfare Association (VARWA)

# & NIVAS

---

శ్రీ / శ్రీమతి Visakhapatnam

వార్డు Date:

GVMC, Visakhapatnam.

అయ్యా! / అమ్మా!

**విషయం : ఆస్తి పన్ను పద్ధతి మార్పు - పెంపుదల**

జూన్ 3వ తేదీన GVMC కమిషనర్ ఆస్తి పన్ను పై జారీ చేసిన ముసాయిదా నోటిఫికేషన్ అత్యంత భారమైనదని, దానిపై GVMC లో జరిగే చర్చలో తమరు పాల్గొని వ్యతిరేకించాలని, దానిని రద్దు చేయించాలని కోరుతూ ఈ వినతి పత్రాన్ని సమర్పిస్తున్నాము.

ఇంత వరకు అద్దె విలువ ఆధారంగా ఇంటి పన్ను వసూలు చేస్తున్నారు. ఇక పైన Stamps and Registration డిపార్ట్మెంట్ వారు ఏటేటా నిర్ణయించే ఆస్తి విలువ ఆధారంగా ఇంటి పన్ను వసూలు చేస్తారు. అంటే ప్రతి ఏడాదీ ఆస్తి పన్ను పెరుగుతుంది, భారీగా పెరుగుతుంది.

ఆస్తి పన్ను ప్రతి ఏడాదీ చెల్లించేది. కాబట్టి, ప్రతి ఏడాదీ పొందే ఆదాయం బట్టి ఆస్తి పన్ను నిర్ణయించడం జరగాలి. ఇంటిని అమ్ముకునే టప్పడే ఆస్తి విలువ ఆదాయం గా చేతికి అందుతుంది. అద్దె మాత్రమే ప్రతి ఏడూ అందుతుంది. కాబట్టి, అద్దె ఆధారంగా పన్ను విధించడమే సమంజసం.

మార్కెట్ విలువ లో నివాస గృహాలకు 0.15% , ఇతర గృహాలపై 0.30%, ఖాళీ స్థలాలపై 0.50% ఆస్తి పన్ను విధిస్తామని ప్రకటించారు. దీని వల్ల కొత్త పన్ను పాత పన్నుకి 3 నుండి 6 రెట్లు పెరిగే ప్రమాదముంది. ఇంత పెద్ద భారం సామాన్య ప్రజలు తట్టు కోలేరు. కమర్షియల్ షాప్స్ కి కూడా పెద్ద భారమే పడుతుంది. చిన్న చిన్న వ్యాపారులు దీన్ని తట్టు కోలేరు. పైసా రాబడి లేని ఖాళీ స్థలాలపై 0.50% పన్ను మరీ దారుణం. పాత పద్ధతిలో నివాస ప్రాంతాన్ని బట్టి, బిల్డింగ్ స్ట్రక్చర్ బట్టి, బిల్డింగ్ వయస్సు ని బట్టి కొన్ని రాయితీలు ఇస్తున్నారు. కొత్త పద్ధతిలో అవేవీ లేవు.

అప్పు కావాలంటే పట్టణ సంస్కరణలను అమలు చెయ్యాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి షరతులు విధించింది. అర్థ రహితమైన మార్కెట్ విలువ ఆధారిత ఇంటి పన్ను విధించడం, మ్యున్సిపాలిటీ సాధారణంగా అందించే పౌర సేవలకు యూజర్ ఛార్జీలు వసూలు చెయ్యడం ఈ పట్టణ సంస్కరణల్లో భాగమే. ఈ షరతులకు లొంగి మనపై ఈ విధమైన భారాలు మోపడం అన్యాయం. అందులో భాగమే ఇటీవల చెత్త పై భారీగా వడ్డించిన యూజర్ చార్జీలు.

ఆస్తి పన్ను విషయంలో కొత్త పద్ధతి వద్దు. పాత పద్ధతే ముద్దు అని నగర ప్రజలు భావిస్తున్నారు. ముసాయిదా నోటిఫికేషన్ లో పద్ధతి మార్పు పై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసేసింది. ప్రతిపాదించిన పన్ను శాతాలపై అభ్యంతరాలు ఏమయినా ఉంటే నెల రోజుల్లో గా తెలియ జేయ మన్నారు. ఇది అప్రజాస్వామికం. ఎందుకంటే, ప్రజలపై ప్రభావం చూపే ఆస్తి పన్ను వసూలు చేసే పద్ధతి మార్పు చట్టం చేసినపుడు ప్రజాభిప్రాయం తీసుకోవాలి. కానీ అప్పుడు తీసుకోలేదు. అందుకే ప్రజలు ఇప్పుడు వ్యక్తం చేస్తున్నారు.

నగరంలోని అపార్ట్మెంట్ లు మరియు కాలనీల్లో ని ప్రజలు ఆస్తి పన్ను పెంపు పై అనేక భయాందోళనలను 'వార్డ్ నివాస్' సంఘాల వద్ద వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ ఈ పద్ధతి మార్పును వ్యతిరేకిస్తున్నారు. దానికి మద్దతు పలికే వారు ఒక్కరూ లేరు. మన వార్డు లో కూడా అంతే. పన్ను పద్ధతి మార్పు, అప్రజాస్వామిక విధానం, భారీగా పన్ను వడ్డింపులను వ్యతిరేకిస్తూ ప్రజలు తమ అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారు.

కోవిడ్ రెండో దశ ఉధృతంగా పెరిగి ప్రజల జీవితాలను కకావికలం చేసి, ప్రాణాలు బలి గొంటున్న వేళ, మరో పక్క రాష్ట్ర ప్రభుత్వం విధించిన కర్ఫ్యూ అమలు జరుగుతున్న వేళ జూన్ 3వ తేదీన ఈ ముసాయిదా నోటిఫికేషన్ జారీ చెయ్యడం అమానుషం. కోవిడ్ భయంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రజలు తమ అభ్యంతరాలను సమర్పించడానికి ప్రయత్నం చేశారు. కానీ, సచివాలయాలలో అభ్యంతరాలను తీసుకోలేదు, GVMC మెయిన్ ఆఫీసు లోనూ, జోనల్ ఆఫీసుల్లోనూ టపాల్స్ సెక్షన్ లో తీసుకోలేదు, సమర్పించిన అభ్యంతరాల కి అక్నాలడ్జ్మెంట్ గాని రశీదు గాని ఇవ్వలేదు. ఆన్లైన్ లో పెట్టు కుందామంటే mail id ని నోటిఫికేషన్ లో ఇవ్వలేదు. ఇలాంటి పరిస్థితుల్లో అభ్యంతరాలను పెట్టాలా ? వద్దా ? అనే సందేహంలో ప్రజలు చిక్కు కున్నారు.

వీటన్నింటినీ అధిగమించి కొంత మంది అభ్యంతరాలు తెలిపారు. 9297 మంది నుండి అభ్యంతరాలు తమకు అందినట్లు GVMC ప్రకటించింది. పరిస్థితులు సాధారణంగా ఉంటే చాలా అధిక సంఖ్యలో అభ్యంతరాలను సమర్పించేవారు. ఆస్తి పన్ను పద్ధతి మార్పు, భారీ పెంపుదల ను తిరస్కరించాలని Change.org లో వేసిన రెండు పిటిషన్ల పై 6000 మంది పైగా సంతకాలు చేశారు. వీటిని బట్టి ప్రజల్లో దీనిపై ఉన్న వ్యతిరేకత అర్థం చేసుకోవచ్చు.

నగరంలో రెవెన్యూ ఆదాయం పెంచుకోవడానికి క్రమశిక్షణతో పన్ను చెల్లించే వారిపై మరిన్ని భారాలు పెంచడం తగదు. ఎగ్గొట్టే వారి నుండి వసూలు చేసే విధానాలు కఠినతరం చెయ్యాలి. గంగవరం పోర్టు, హిందూజా పవర్ ప్రాజెక్ట్ వంటి కంపెనీలకు ఆస్తి పన్ను రాయితీ లిచ్చారు. అన్ని రకాల మౌలిక సదుపాయాలను GVMC ఏర్పాటు చేస్తూ, పన్ను రాయితీ లు ఎందుకివ్వాలి ? ఆ భారాలను మనపై ఎందుకు మోపాలి ? తమ బస్సులు, కార్ల పార్కింగ్ కోసం నగర రోడ్లను విచ్చలవిడిగా వాడుకుంటున్న కార్పొరేట్ విద్యా సంస్థలు, ఆసుపత్రులు, హోటల్స్ నుండి అధిక పన్నులు వసూలు చెయ్యాలి. సామాన్యులను ఇబ్బందులకు గురి చెయ్యకుండా, ఇలా అనేక మార్గాల్లో GVMC ఆదాయం పెంచుకోవచ్చు.

ప్రజానీకం తెలిపిన అభ్యంతరాల తో GVMC కౌన్సిల్ లో జరిగే చర్చలో మన వార్డు తరపున తమరు పాల్గొని పన్ను పద్ధతి మార్పును పూర్తిగా వ్యతిరేకించాలని, ముసాయిదా నోటిఫికేషన్ ను రద్దు చేయించాలని కోరుతున్నాము.

కరోనా తో కష్టాల్లో ఉన్న ప్రజలకు తెలంగాణా, గుజరాత్, మహారాష్ట్ర, ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో రాయితీలు, మినహాయింపులు ఇచ్చారు. మన విశాఖపట్నం ప్రజలు కూడా కష్టాల్లో ఉన్నారన్న విషయం గమనించి, మాకు కూడా రాయితీలు, మినహాయింపులు ఇచ్చే విధంగా GVMC కౌన్సిల్ లో తమ వాణి వినిపించాలని, ఆస్తి పన్ను చెల్లింపుల నుండి మాకు మినహాయింపు ఇప్పించాలని తమకు విజ్ఞప్తి చేస్తున్నాము.

**Secretary/ President , VARWA, Secretary/President, NIVAS**

---

B 25, Jeevan Soudha Apartments, MMTC Colony, HB Colony PO, Visakhapatnam, AP State – 530022. Mobile : 9440133400